మన మాట వార్త

ప్రతి పదం ప్రజల పక్షం

PRGI NO. TGTEL/26/A8779

TELANAGANA సంపుటి 17 సంచిక 195

శుక్రవారం | 12 నవంబర్ | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

సత్య నాదెళ్లను వెనక్కినెట్టి నెం.1గా సుందర్ పిచాయ్

హరూన్ గ్లోబల్ ఇండియన్స్ జాబితాలో సుందర్ పిచాయ్ టాప్



అండర్-19 ఆసియా కప్ సెమీస్లో

అదరగొట్టిన టీమిండియా.. ఫైనల్లో పాక్తో పోరుకు సై



గాజులరామారంలో ప్రభుత్వ

భూముల పరిరక్షణ గాలికి?

సర్వే నంబర్ 345/1లో

5 ఎకరాలు.. 345/2లో

4.7 గుంటలు!

ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలపై అనుమానాలు..

రెవెన్యూ అధికారుల

మౌనం వెనుక కారణమేంటి?

పేదోడిపై ప్రతాపం చూపే

అధికారులు.. కోట్ల విలువైన ప్రభుత్వ

భూముల విషయంలో ఎందుకు

మౌనం వహిస్తున్నారు?



రూ.22 కోట్ల ప్రభుత్వ భూమికి

రియల్ ఎస్టేట్ ఎసరు!



కుత్బుల్లాపూర్ మన మాట సిటీ డెస్క్: ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికార యంత్రాంగం ఏం చేస్తోంది? ప్రజల ఆస్తిగా ఉండాల్సిన కోట్ల రూపాయల విలువైన భూముల విషయంలో నిర్లక్ష్యం ఎందుకు? ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత కలిగిన రెవెన్యూ అధికారులు కళ్లముందే నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదు? కుత్బుల్లాపూర్ రెవెన్యూ మండల పరిధిలోని గాజులరామారంలో ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 345/1లో సుమారు 5 ఎకరాలు, సర్వే నంబర్ 345/2లో 4.7 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా ఉందనే అంశం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతటి విస్తీర్ణంలో ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతంలోనే ఆక్సిజన్ పెర్ల్ పేరుతో భవన నిర్మాణ పనులు కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వ భూమిలోనే నిర్మాణాలా?

ఆక్సిజన్ పెర్ల్ పేరుతో

చేపడుతున్న నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో ఉన్నాయా? లేక ప్రైవేటు భూమిలో ఉన్నాయా? నిర్మాణదారులకు ఆ భూమిపై ఎలాంటి హక్కులు ఉన్నాయి? సంబంధిత శాఖల నుంచి అవసరమైన నిర్మాణ అనుమతులు పొందారా? రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమి ఎవరి పేరుతో నమోదై ఉంది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం రావాల్సి ఉంది.ప్రభుత్వ భూమికి ఆనుకొని ఉన్న ప్రైవేటు స్థలాలను కలుపుకొని నిర్మాణాలు చేపడుతున్నారా? భూమి హద్దులు సక్రమంగా నిర్ణయించారా? అనే అంశాలను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

రూ.22 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి!

స్థానికంగా వినిపిస్తున్న అంచనాల ప్రకారం సుమారు 2,300 గజాల ప్రభుత్వ భూమి విలువ రూ.22 కోట్ల వరకు ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ విలువ, భూమి విస్తీర్ణం, యాజమాన్య వివరాలను అధికారిక రికార్డులు, మార్కెట్ విలువల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది.ఒకవైపు ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు కోట్ల రూపాయల విలువైన భూములపై వివాదాలు, ఆక్రమణ ఆరోపణలు తెరపైకి రావడం ఆందోళన కలిగిస్తోంది.

రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా?

సర్వే నంబర్లు, ప్రభుత్వ భూముల వివరాలు రెవెన్యూ శాఖ రికార్డుల్లో ఉండాలి. మరి సర్వే నంబర్ 345/1, 345/2 భూములపై సమగ్ర పరిశీలన జరిగిందా? ప్రభుత్వ భూముల హద్దులను గుర్తించారా? ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి అభ్యంతరాలు వచ్చాయి? నిర్మాణ అనుమతులు ఇచ్చిన శాఖలు భూమి యాజమాన్యాన్ని పరిశీలించాయా?ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. కేవలం ఫైళ్లలో రికార్డులు పరిశీలించడం కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని ప్రజల ముందుంచాలి.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి!

కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి:

1. సర్వే నంబర్ 345/1, 345/2లో సమగ్ర భూ సర్వే నిర్వహించాలి.
2. ప్రభుత్వ భూముల విస్తీర్ణం, హద్దులను అధికారికంగా నిర్ధారించాలి.
3. ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలకు సంబంధించిన పట్టా పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, అనుమతులను పరిశీలించాలి.
4. రెవెన్యూ రికార్డులు, భూమి యాజమాన్య వివరాలను ప్రజలకు వెల్లడించాలి.
5. ప్రభుత్వ భూమిలో ఆక్రమణ లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
6. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన అధికారుల పాత్రపైనా విచారణ జరపాలి.

ప్రభుత్వ భూమి ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు.. అది ప్రజల సంపద!

గాజులరామారంలోని సర్వే నంబర్ 345/1, 345/2 భూముల వ్యవహారంపై ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుస్తుందా? ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేస్తుందా? లేక ప్రజల ఆస్తుల పరిరక్షణ అంశం కూడా అధికారుల ఫైళ్లకే పరిమితం అవుతుందా? రూ.22 కోట్ల ప్రభుత్వ భూమిపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాల్సింది ఎవరు? ప్రజల భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. ఆ బాధ్యతను నెరవేర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు!



పేదోడికో ఒక న్యాయం.. పెద్ద నిర్మాణాలకో మరో న్యాయమా?

సామాన్యుడు చిన్న స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే నిబంధనల పేరుతో అధికారులు వెంటనే చర్యలకు దిగుతారు. మరి ప్రభుత్వ భూముల విషయంలో ఇంతటి ఆరోపణలు వస్తున్నప్పుడు అదే వేగంతో విచారణ ఎందుకు జరగడం లేదు? చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. ప్రభుత్వ భూమి విషయంలో ఎవరికీ ప్రత్యేక మినహాయింపులు ఉండకూడదు.

PROFORMA FOR FURNISHING DETAILS OF AGRICULTURE PROPERTIES UNDER SECTION 22-A(1) (b) OF THE REGISTRATION ACT,1908 FOR PROHIBITION

Sl.No	Name of the District	Name of the Mandal	Name of the Village/ Town	Sy.No. & Sub-Division No. (if any)	Survey No. (if applicable)	Hissa No. (if applicable)	Extent (Ac-gts.)	State Government / Central Government
1	2	3	4	5	6	7	8	9
43	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	342/4	-	-	4-00	State Government
44	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	342/5	-	-	4-00	State Government
45	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	342/6	-	-	5-00	State Government
46	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	345/1	-	-	5-00	State Government (DOUBLE BEDROOMS, RAJIV SWAGRUHA)
47	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	345/2	-	-	4-07	State Government (DOUBLE BEDROOMS, RAJIV SWAGRUHA)
48	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	346/1	-	-	3-19	State Government (DOUBLE BEDROOMS, RAJIV SWAGRUHA)
49	Medchal-Malkajgiri	Quthbullapur	Gajularamaram	346/2	-	-	5-20	State Government (DOUBLE BEDROOMS, RAJIV SWAGRUHA)